# శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

తిరుపతి సమీపం తిరుచానూరులో వెలసియున్న శ్రీవారి దేవేరి శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు నవంబరు 30 శనివారంనుండి డిశెంబరు 8 ఆదివారం వరకు తొమ్మిదిరోజులపాటు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ తొమ్మిదిరోజులు విద్యుద్దీపా లంకరణతో, లక్షలాది మంది భక్తులతో, అమ్మవారి నామోచ్చారణతో తిరుచానూరు వెలిగిపోయింది.

నవంబరు 29 శుక్రవారంనాడు అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. వేకువజామునే అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి ప్రత్యేకపూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆ సాయంత్రం అమ్మవారి గర్భగుడిలో సేనాధిపతి ఉత్సవాన్ని నిర్వహించారు.

**ధ్వజారోహణం**

నవంబరు 30 శనివారం ఉదయం జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభ మయ్యాయి. అమ్మవారి బ్రహ్మోత్స వాలకు సకల దేవతలను, దిక్పాలకులను ఆహ్వానించ డానికై గజపటాన్ని ఎగురవేసారు. నాలుగు మాడవీధులలోను అమ్మవారికి తిరుచ్చి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఈ ఉత్సవాన్ని దర్శించారు. ఆ రోజు రాత్రి అమ్మవారు చిన్నశేషవాహనంపై నాలుగుమాడ వీధులలోను ఊరేగారు. సర్వాలంకారభూషితయై సూర్యునిమించిన తేజస్సుతో వైకుంఠనాథుని రూపంలో అమ్మవారు చిన్నశేషవాహనాన్ని



అధిరోహించి భక్తులను కరుణించారు. అమ్మవారి వాహనానికి ముందు అలంకరింప బడిన గజ, తురగ, పదాతిదళాలు నడిచాయి.

డిశంబరు 1 ఆదివారం ఉదయం అమ్మవారు పెద్దశేషవాహనాన్ని అధిరోహించి చతుర్మాడవీధులలో ఊరేగి భక్తులను కరుణించారు. ఆ రోజు ఉదయంవేం పెద్దశేషవాహనాన్ని అత్యంత శోభాయమానంగా అలంకరించారు. నిత్య అర్చనలు, సేవా కైంకర్యాలు పూర్తి అయిన పిదప అమ్మవారి ఉత్సవమూర్తిని వాహన మండపంవద్దకు తీసుకువచ్చారు. అక్కడ సర్వాలంకారాలతో అమ్మవారిని అత్యంత శోభాయమానంగా అలంకరించి వాహనాన్ని అధిరోహింప చేశారు. చల్లని నవ్వులతో అలమేలు మంగమ్మ అందరినీ కరుణిస్తూ తిరువీధులలో ఊరేగారు.

ఆ రాత్రి అమ్మవారు హంసవాహనంపై ఊరేగి భక్తులను కరుణించారు. ధవళవస్త్ర ధారిణియై సరస్వతీ అలంకారములో చిరునవ్వులు చిందిస్తూ ముందుకు సాగుతున్న అమ్మవారిముందు విద్యుద్దీపాలన్నీ చిన్న బోయాయి.

డిశంబరు 2 సోమవారం ఉదయం శ్రీ పద్మావతీ అమ్మవారు ముత్యపు పందిరి వాహనంలో ఊరేగి భక్తులకు దర్శనం ఇచ్చారు. అలనాడు శ్రీకృష్ణుడు చేసిన కాళీయమర్దనాన్ని గుర్తుకుతెస్తూ కాళీయ మర్ధన రూపం ధరించి అమ్మవారు భక్తులకు కనువిందు చేసారు. అరిషడ్వర్గాలు మానవులను ప్రలోభ పెట్టే కాళీయుని పడగలని, వాటిని అణగద్రొక్కినపుడే భగవానుని సమీపంలోకి వెళ్లగలరనే సందేశాన్ని ఇస్తున్నట్లు అమ్మవారి కాళీయమర్ధన రూపం అందరినీ అలరించింది. ఆ రాత్రి అమ్మవారు యోగనరసింహరూపంలో సింహవాహనంపై నాలుగు మాడవీధులలోను ఊరేగారు. యోగనరసింహరూపంలో భక్తులను కరుణిస్తూ ఊరేగిన అమ్మవారిని వేలాదిమంది భక్తులు దర్శించి తరించారు. భక్తులందరూ ప్రహ్లాదులే అని వారికి వచ్చే కష్టాలు హిరణ్యా కశపులని, అమ్మవారి అభయప్రదానం దొరికినవారికి కష్టాలు దరిచేరవని సందేశం ఇస్తున్నట్లు అమ్మవారి వాహనసేవ సాగింది.

డిశంబరు 3 మంగళవారంనాడు ఉదయం అమ్మవారు కల్పవృక్ష వాహనంపై భక్తులను కరుణించారు. అత్యంత

## వార్తాలహరి

# తిరుమలలో ఆత్మహత్య మహాపాపం

శ్రీ వ్యాసాశ్రమం పీఠాధిపతులు పూజ్యశ్రీ విద్యానందగిరి స్వాములవారు ఒక సందేశం పంపుతూ ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

అనేక కారణాలతో తిరుమలలో కొందరు ఆత్మహత్యలు చేసుకొంటున్నట్లు తెలియవచ్చింది. అలాంటి చర్యలు అక్కడ ఏ మాత్రం తగవు. ఆత్మహత్యవల్ల మహాపాపం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

కాశీలో మరణిస్తే మోక్షం వస్తుందని చెప్పడం కద్దు. అక్కడ కూడా సహజంగా సంభవించే మరణాన్ని ఉద్దేశించే అలా చెప్పడం జరిగింది. ఉద్దేశ్యపూర్వకంగా చేసుకొనే ఆత్మహత్య ఎక్కడైనా అనుచితమైన దుశ్చర్య మాత్రమే

అన్యక్షేత్రే కృతం పాపం పుణ్యక్షేత్రే వినశ్యతి

పుణ్యక్షేత్రే కృతం పాపం బ్రహ్మ లోకేన నశ్యతి.

ఇతర క్షేత్రాలలో చేసిన పాపం పుణ్యక్షేత్రంలో నశిస్తుంది. కాని పుణ్య క్షేత్రంలో చేసిన పాపం బ్రహ్మలోకానికి వెళ్లినా నశించదు. కావున పుణ్యక్షేతంలో ఆత్మహత్యాది పాపాలు చేయరాదు.

పైగా ఇలాంటి చర్యలవల్ల పుణ్యక్షేత్రాలలోని పవిత్రమైన వాతావరణం కలుషితమౌతుంది. భక్తితో భగవంతుణ్ణి ఆరాధించి భవదనుగ్రహం పొందాలి. ఆత్మహత్యకు పాల్పడేవారిని భగవంతుడు అనుగ్రహించడు. వారు మహాపాపానికి గురి అవుతారు. బహు దుఃఖాలను పొందుతారు.

జనులెవ్వరూ ఇలాంటి అకృత్యాలకు పాల్పడుకుందురుగాక!

శ్రీశ్రీశ్రీ విద్యానందగిరి స్వామి
వ్యాసాశ్రమము
ఏర్పేడు, చిత్తూరుజిల్లా.

శోభాయమానంగా తీర్చిదిద్దిన కల్పవృక్ష వాహనంపై కమలవాసినియైన పద్మావతీ అమ్మవారు అధిరోహించి భక్తులకు దర్శనం ఇచ్చారు. వాహనమండపానికి తీసుకువచ్చిన అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ముందుగా విశేష పూజలు జరిపి ఆ పిదప గోపాలకృష్ణుని రూపాన్ని ధరింపజేసి కల్పవృక్షవాహనంపైన అమ్మవారిని అధిరోహింప చేశారు. వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించి తరించారు. ఆరోజు రాత్రి అమ్మవారు హనుమద్వాహనంపై ఊరేగారు. జగన్మాతయైన అలమేలు మంగమ్మ శ్రీరాముని రూపాన్ని ధరించారు. శ్రీరామునికి అత్యంత విశ్వాస పాత్రుడు, భాగవతోత్తముడు అయిన హనుమంతుని వాహనంపై శ్రీరాముని రూపంధరించిన అమ్మ అధిరోహించి నాలుగు మాడవీధులలోను ఊరేగి భక్తులను ఆశీర్వదించారు. కళ్లల్లో కోటి వెలుగులతో ఊరేగుతున్న అమ్మవారిని దర్శించి భక్తులు పరవశించి పోయారు. భజన బృందాలు, నృత్య గానాలు, భగవన్నామస్మరణలు చేస్తున్న వారితో తిరుచానూరు పులకించిపోయింది.

డిశంబరు 4 బుధవారం ఉదయం శ్రీ పద్మావతీ అమ్మవారు పల్లకీ వాహనంలో ఊరేగారు. ఉదయాన్నే నిత్య పూజానివేదనల అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వాహన మండపంవద్దకు తీసుకువచ్చారు. పల్లకీ వాహనాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారు మోహినీ అవతారాన్ని దాల్చి జగన్మోహనాకారంతో పల్లకిని అధిరోహించి ఊరేగారు. విశ్వమోహనమైన అమ్మవారి అద్భుతరూపాన్ని చూచి భక్తజనం పులకించిపోయారు. ఆ సాయంత్రం అమ్మవారు గజవాహనంపై ఊరేగారు.

డిశంబరు 5 గురువారంనాడు శ్రీ పద్మావతీ అమ్మవారు సర్వభూపాల వాహనంపై ఊరేగారు. సర్వాలంకార శోభితమైన సర్వభూపాల వాహనంపై వేణుగోపాలస్వామి రూపంలో అలంకరించిన అమ్మవారిని

అధిరోహింప చేశారు. ఆ అలంకారంలో నాలుగుమాడవీధులలో ఊరేగిన అమ్మవారిని వేలాదిమంది భక్తులు దర్శించి తరించారు.

## గరుడోత్సవం

ఆ రాత్రి పద్మావతీ అమ్మవారికి అత్యంత వైభవంగా గరుడోత్సవం నిర్వహించారు. దివి నుంచి వైకుంఠమే భువికి దిగివచ్చిందా అన్నట్టు తిరుచానూరు వెలిగిపోయింది. భక్తుల సంఖ్య అత్యధికమై జనసంద్రంలా కనిపించింది. అమ్మవారు శ్రీ మహావిష్ణువు రూపాన్ని ధరించి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడవాహనాన్ని అధిరోహించి తిరుచానూరు తిరు వీధులలో తిరిగారు. తిరుమల నుంచి శ్రీవారి పాదాలు ప్రత్యేకంగా అమ్మవారి గరుడసేవకోసం తిరుచానూరుకు చేరుకొన్నాయి. అమ్మవారు వాటిని ధరించి గరుడవాహనం అధిరోహించారు. అడుగు అడుగున హారతులు అందుకొంటూ అమ్మవారు భక్తులను కరుణించారు.

డిశంబరు 6 శుక్రవారంనాడు సూర్యప్రభవాహనంలోనూ ఆ రాత్రి చంద్రప్రభ వాహనంలోనూ అమ్మవారు ఊరేగి భక్తులను ఆశీర్వదించారు.

డిశంబరు 7 శనివారంనాడు అమ్మవారికి అత్యంత వైభవంగా రథోత్సవం జరిగింది. భక్తజనాలు అమ్మవారికి నీరాజనాలు సమర్పిస్తుండగా అమ్మవారు రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి రథాన్ని లాగడానికి భక్తులు తోసుకువచ్చారు. భక్తి పారవశ్యంతో భక్తులు రథాన్ని లాగుతూ వుండగా అమ్మవారు చల్లని చూపులతో సకల చరాచర సృష్టిని ఆశీర్వదించారు. ఆ రాత్రి అమ్మవారు అశ్వవాహనాన్ని అధిరోహించారు. కల్కి అవతారాన్ని ధరించిన అమ్మవారు ధరలో ధర్మాన్ని నిలబెట్టటానికా అన్నట్లు సర్వాలంకార భూషితయై అశ్వాన్ని అదిలిస్తూ నాలుగు మాడవీధులలో తిరిగి భక్తులకు అభయ ప్రధానం చేశారు.



## డయల్ యువర్ ఇ.ఓ.!
## ఇ.ఓ. తో మాట్లాడండి!

**డయల్ యువర్ ఇ.ఓ.!**

యాత్రికులకు అపూర్వ అవకాశం! ఏ ప్రాంతం నుంచైనా మీరు నేరుగా కార్య నిర్వహణాధికారితో మాట్లాడవచ్చు!

శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి సౌకర్యం తదితర విషయాలపై మీ సలహాలు, సూచనలు, సమస్యలు అన్నీ నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారితో మాట్లాడండి. సలహాలు చెప్పండి! సూచనలు చెయ్యండి!!

**ప్రతి శుక్రవారం మీరు నేరుగా ఇ.ఓ.తో మాట్లాడవచ్చు.**

**ఫోన్ నెం: 0877 - 2277261**

**సమయం : ఉ 8-30 నుండి 9-00 గంటలవరకు**

**ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోండి! తి.తి. దేవస్థానం యాత్రికులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు మీ సూచనలివ్వండి.**

## పంచమి తీర్థం

డిశంబరు 8 ఆదివారం ఉదయం జరిగిన పంచమి తీర్థం (చక్రస్నానం)తో శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఆ రోజు ఉదయం తిరుచానూరులో ఉన్న పద్మసరోవరంలో అమ్మవారి పంచమితీర్థ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవంలో భాగంగా వేలాదిమంది భక్తులు శ్రీ పద్మసరోవరంలో స్నానమాచరించి పునీతు లయ్యారు.

అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరుకు తరలివచ్చిన వేలాదిమంది భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను దేవస్థానం చేపట్టింది. ముఖ్యంగా భక్తుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించింది. దేవస్థానం ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు అందరూ దగ్గర ఉండి భక్తులకు కావలసిన సౌకర్యాలను సమకూర్చారు.

ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా అమ్మవారికి తిరుమల శ్రీవారి ఆలయంనుంచి సంప్రదాయ బద్ధంగా డిశంబరు 8 ఆదివారం ఉదయం 'సారె' అందింది. శ్రీవారి ఆలయంలో ప్రత్యేకపూజలు అందుకున్న ఈ సారెను శ్రీవారు అమ్మవారికి పంపారు. ఇది ఎంతోకాలంగా వస్తున్న సంప్రదాయం.

ఈ బ్రహ్మోత్సవాలలో దేవస్థానంలోని వివిధశాఖలకు చెందిన ఉద్యోగులందరూ అకుంఠితంగా శ్రమించారు. ఉద్యానవన శాఖ, ఇంజనీరింగుశాఖ, విద్యుత్తు శాఖలకు చెందిన ఉద్యోగులు ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. దేవస్థానం చేసిన ఏర్పాట్లపట్ల భక్తులు ఎంతో సంతృప్తిని వ్యక్తంచేశారు.